నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శుక్రవారం 3 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 3, 2023 | NAGARKURNOOL | పేజీలు : 12 PAGES


అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణకు వేళైంది. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో నామినేషన్ల పర్వం మొదలు కానున్నది. 9వ తేదీన దివ్యమైన ముహూర్తం ఉండడంతో ఆ రోజు పెద్ద ఎత్తున వేసేందుకు ఫిక్స్ అయ్యారు. అభ్యర్థుల జాతక బలం మేరకు తేదీలు, టైం మేరకు మంచి ఘడియలు చూసుకుంటున్నారు. మరికొందరు సెంటిమెంట్ ప్రకారం వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఒక్కొక్కరూ నాలుగైదు సెట్లు దాఖలు చేసే అవకాశం ఉన్నది. 10 వరకు స్వీకరించి.. 13న పరిశీలన చేసి, 15వ తేదీ వరకు ఉపసంహరణకు ఈసీ గ డువు విధించింది. 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలకు ఈవీఎంలు చేరగా.. ఆయా జిల్లాల కలెక్టర్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 3,021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అధికారులు గత ఎన్నికలకంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 517 పోలింగ్ కేంద్రాలు (107 సమస్యాత్మకం), నాగర్‌కర్నూల్‌లో 817 (276 సమస్యాత్మకం), వనపర్తిలో 541 (302 సమస్యాత్మకం), నారాయణపేటలో 553 (212 సమస్యాత్మకం), జోగుళాంబ గద్వాల జిల్లాలో 593 పోలింగ్ కేంద్రాలు (306 సమస్యాత్మకం) ఏర్పాటు చేశారు. ఇకపై అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా , లెక్కా పత్రమంతా అధికారుల చేతుల్లోనే ఉండనున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# నామినేషన్లకు వేళాయే..

- నియోజక వర్గాలకు చేరిన ఈవీఎంలు
- సర్వం సిద్ధం చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు
- అభ్యర్థుల లెక్కాపత్రమంతా ఇక ఆఫీసర్ల చేతుల్లో..

వివరాలు 4లో..

- నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- అభ్యర్థుల నామినేషన్ల దాఖలు షురూ..
- స్వీకరించనున్న రిటర్నింగ్ ఆఫీసర్లు
- 10 వరకు స్వీకరణ.. 13న పరిశీలన
- 15న ఉపసంహరణకు గడువు
- 9న నామినేషన్లకు శుభ ముహూర్తం

- 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఫలితాలు






ఆత్మీయ సమ్మేళనంతో అభివృద్ధికి చిహ్నంగా ఫోన్‌లైట్లతో చూపుతున్న యువత

## సమ్మేళనం సక్సెస్

- నాగర్‌కర్నూల్‌లో భారీగా హాజరైన యువకులు
- బీఆర్‌ఎస్‌కు జై కొడుతూ హోరెత్తిన నినాదాలు
- వివిధ మండలాల నుంచి భారీ బైక్ ర్యాలీలు
- విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

IV

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మర్రి అన్న ఆత్మీయ యువ సమ్మేళనం సక్సెస్ అయ్యింది. నియోజకవర్గానికి చెందిన దాదాపు పది వేల మంది యువకులు పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతుండగా యువకులంతా కేరింతలు, చప్పట్లు కొడుతూ బీఆర్‌ఎస్‌కి జై కొడుతూ నినాదాలు చేశారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని మర్రి చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధే మళ్లీ గెలిపిస్తుందని చెప్పగా యువకులంతా ఫోన్ లైట్లు ఆన్ చేసి అభివృద్ధికి చిహ్నంగా చూయించారు. సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు వివిధ మండలాల నుంచి యువకులు భారీగా బైక్ ర్యాలీతో సభకు చేరుకున్నారు.

- నాగర్‌కర్నూల్, నవంబర్2 (నమస్తే తెలంగాణ)

- పార్టీలోకి ఘన స్వాగతం
- ఎమ్మెల్యే మర్రి
- కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయింది
- మాజీ మంత్రి నాగం

8

## నాగంను అవమానించారు



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి జనార్దన్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే మర్రి

చారకొండలో మాట్లాడుతున్న విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



## హత్యా రాజకీయాలకు తెర లేపిన కాంగ్రెస్

- అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఆదరించండి
- అచ్చంపేట ప్రజల కోసమే జీవిస్తా..
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

వివరాలు 8లో..

- జూపల్లిని శాశ్వతంగా ఇంటికి పంపుదాం
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్ గూటికి భారీగా చేరిన నాయకులు

8

## గులాబీ జెండాను ఎగురేద్దాం



కొల్లాపూర్‌లో సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి